# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.18.09.2025.**

**దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మరియు విజయవాడ ఉత్సావ్ కార్యక్రమాల నేపథ్యంలో వాహనదారుల సౌలభ్యం కోసం వెస్ట్ బైపాస్ ఏరియాను పరిశీలించిన పోలీస్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టర్ గార్లు**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను మరియు విజయవాడ ఉత్సావ్ పురస్కరించుకొని ప్రయాణికులకు మరియు వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో వారి ప్రయాణాలను సాగించాలనే ఉద్ధేశంతో ఈ రోజు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గార్లు, ఏ.పి.ట్రాన్స్కో అధికారులు, వెస్ట్ బైపాస్ ప్రాజెక్టు డైరెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వెస్ట్ బైపాస్ ఏరియాను పూర్తిగా పరిశీలించి వాహనదారుల ప్రయాణాలపై సాధ్యా సాధ్యలపై చర్చించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది.

ఈ సారి దసరా ఉత్సవాలకు 15లక్షల మంది భక్తులు వస్తారని అంచనా ఉన్నట్లు, సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తూ పాటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎన్నడూ లేనివిధంగా విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి నగరానికి వచ్చిన ప్రయాణికులకు మరియు నగరం మీదుగా ప్రయాణించే ప్రయాణికులు ఎక్కడా ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రయాణం సాగించడానికి, ట్రాఫిక్ సౌలాభ్యం కోసం వెస్ట్ బైపాస్ ను ఉపయోగించాలని సంబంధిత శాఖల వారితో సమన్వయం చేసుకుని వాహనదారుల ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లను చెయాలని అధికారులకు ఆదేశాలను అందించడం జరిగింది.

ఈ నేపథ్యంలో మరోసారి పార్కింగ్ ఎరియాలను, కుమ్మరిపాలెం నుండి దుర్గాఘాట్ వరకు క్యూలైన్లను, దుర్గాఘాట్ నుండి మహామండపం, కనకదుర్గా నగర్, రథం సెంటర్, వినాయక టెంపుల్, సీతమ్మ వారి పాదలు మరియు హోల్డింగ్ ఏరియాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశా ఐ.ఏ.ఎస్.గారు, పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఏ.డి.సి.పి. శ్రీ జి. రామ కృష్ణ గారు, ఏ.పి.ట్రాన్స్కో అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఇతర ఆర్&బి అధికారులు, ఏ.సి.పి.లు ఇన్స్పెక్టర్లు ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *